
BHARATH SAMACHAR DIGITAL

19, డిసెంబర్ 2025, శుక్రవారం భారత్ సమాచార్

కోటిసంతకాల పత్రాల ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



భారత్ సమాచార్, ప్రకాశం జిల్లా: ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో సేకరించిన కోటి నాలుగు లక్షల పదిహేడు వేల సంతకాల సేకరించిన పత్రాలను రాష్ట్ర గవర్నర్ కు సమర్పించే కార్యక్రమంలో భాగంగా గురువారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్రకార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల సమన్వయకర్తలు, లీజనల్ కోఆర్డినేటర్లు, పార్లమెంట్ పరిశీలకులు, జిల్లాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులతో వైయస్ జగన్ మోహన్ రెడ్డి సమావేశామయ్యారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, జిల్లా పార్టీ అధక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జడ్పి చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar